# మద్యం మత్తులో ఘర్షణ.. దాడి



యువకుని మృతి



2లో

ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 04 | జూన్ | 2024
పేజీలు 7

# నేటితో ఉత్కంఠకు తెర







- తేలనున్న పార్లమెంటు అభ్యర్థుల భవితవ్యం
- శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పార్లమెంటు ఓట్ల లెక్కింపు
- ఏడు నియోజక వర్గాలు.. ఎనిమిది లెక్కింపు గదులు
- పటిష్ట భద్రత మధ్య ఓట్ల లెక్కింపు




**ప్రజాపక్షం/ ఖమ్మం :** సుదీర్ఘ కాలపు ఉత్కంఠకు నేటితో తెర పడనుంది. పోలింగ్ ముగిసి 20 రోజుల తర్వాత పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం జరగనుంది. ఖమ్మం పార్ల మెంటు ఓట్ల లెక్కింపు ఖమ్మం రూరల్ మండలం శ్రీచైతన్య ఇంజనీ రింగ్ కళాశాలలో జరగనుండగా ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఉన్న కొత్తగూడెం, అశ్వారావుపేట, సత్తుపల్లి, వైరా, మధిర, పాలేరు, ఖమ్మం శాసన సభ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు ఏడు లెక్కింపు గదుల్లో జర గనుండగా పోస్టల్ బ్యాలెట్ల కోసం ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని ఇల్లందు, పినపాక, భద్రాచలం ఓట్ల లెక్కింపు మహబూబాబాద్‌లోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో జరగనుంది. ఖమ్మం లోక్‌సభకు గత నెల 13న జరిగిన ఎన్నికల్లో 75.19 శాతం పోలింగ్ నమోదైంది. బరిలో చాలా మంది అభ్యర్థులు ఉన్నప్పటికీ పోటీ ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి,

మిగతా 2లో..

## బిఆర్ఎస్‌కు ఒక్క సీటు వచ్చే పరిస్థితి లేదు..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పార్లమెంట్ ఎన్నికలలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కు ఒక్క సీటు వచ్చే పరిస్థితు లు కనిపించటం లేదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శా ఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు, మంగాపురం, రాయగూడెం, అప్పల నరసింహాపురం, కొంగర, కట్టుకాచారాం, చెరువుమా ధారం, బుద్ధారం, బైరవునిపల్లి, పైనంపల్లి తదితర గ్రామాలలో జరిగిన సభలలో పాల్గొని ప్రసంగించారు. ప్రజలు నుంచి వివిధ సమస్యల పై పెద్ద ఎత్తున ధరఖాస్తులు

మిగతా 2లో..

## కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు ఎన్ని కల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలి పారు. సోమవారం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల

మిగతా 2లో..

# నేటితో ఉత్కంఠకు తెర

**(మొదటిపేజీ తరువాయి)**

బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ల మధ్యనే ఉంటుంది. బిజెపి అభ్యర్థి వినోదరావుకు గెలిచే అవకాశం లేదు కాని గణనీయమైన ఓట్లు సాధించే అవకాశం ఉందని బిజెపి ఆశాభావంతో ఉంది. గెలుపోటములు కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే ఉన్న కాంగ్రెస్‌కే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డికి వామపక్షాల మద్దతు కూడా సంపూర్ణంగా లభించింది. బిఆర్ఎస్ శాసన సభ ఎన్నికల ఓటమి తర్వాత తిరిగి పుంజుకున్నట్లు కనిపించ లేదు. కొన్ని నియోజక వర్గాల్లో ప్రచారం స్థాయి కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఖమ్మం పార్లమెంటు ఫలితం పై అంతగా ఉత్కంఠ లేదన్న భావన వ్యక్తమవుతుంది. దాదాపు కాంగ్రెస్‌కే అవకాశం ఉండడంతో జిల్లాలోని వివిధ పార్టీల అభిమానులు ఆంధ్రప్రదేశ్ ఫలితాలపై చర్చ చేస్తున్నారు తప్ప ఖమ్మం పార్లమెంటు ఓట్ల లెక్కింపు గురించి అంతగా ఎవరు పట్టించుకోవడం లేదు. మొత్తం 1631039 మంది ఓటర్లు ఉండగా 1241135 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఓట్ల లెక్కింపు కొరకు ఒక్కో నియోజక వర్గానికి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేశారు. ఖమ్మం శాసన సభ పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఎక్కువగా ఉండడంతో 18 టేబుళ్లను ఏర్పాటు చేశారు. 21 రౌండ్లలో మొత్తం ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది.

**లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్ట భద్రత...**

పార్లమెంటు ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పటిష్టంగా మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 250 మంది పోలీసులను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ ఏజెంట్లు, మీడియాకు ప్రత్యేకమైన పాసులు ఇచ్చి కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చేందుకు ప్రత్యేక గేట్లు ఏర్పాటు చేశారు. జిల్లా మొత్తం కోడ్ అమలులో ఉన్నందున 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. మద్యం దుకాణాలకు రేపు సెలవు దినంగా ప్రకటించారు.

**కౌంటింగ్ హాల్స్ ఇలా...**

ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు హాల్ నెం.103 మొదటి అంతస్తులో ఎంవి బ్లాకులో జరుగుతుంది. ఖమ్మం శాసన సభ పరిధిలో 355 పోలీస్ స్టేషన్లు ఉండగా 18 టేబుళ్లు ఏర్పాటు చేసి 20 రౌండ్లలో లెక్కింపును పూర్తి చేస్తారు. పాలేరు ఓట్ల లెక్కింపు ఎంవి బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో హాల్ నెం.001లో జరగనుండగా ఈ శాసన సభ పరిధిలో 290 పోలింగ్ స్టేషన్లు ఉండగా 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 21 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవుతుంది. మధిర శాసన సభ నియోజక వర్గ పరిధిలోని ఓట్ల లెక్కింపు ఎంవి బ్లాక్ లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో హాల్ నెం. 011లో జరగనుండగా ఈ నియోజక వర్గంలో 268 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా 19 రౌండ్లలో లెక్కింపు పూర్తి కానుంది. వైరా నియోజక వర్గ ఓట్ల లెక్కింపు రెండవ అంతస్తులోని హాల్ నెం.210 లో జరగనుంది. 252 బూత్‌లు ఉండగా 14 లెక్కింపు బల్లలు ఏర్పాటు చేసి 18 రౌండ్లలో లెక్కింపును పూర్తి చేయనున్నారు. సత్తుపల్లి ఓట్ల లెక్కింపు ఎంవి బ్లాక్‌లోని రెండవ అంతస్తులో హాల్ నెం.204లో జరగనుండగా ఈ నియోజక వర్గంలో 294 బూత్‌లు ఉన్నాయి. 21 రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయనున్నారు. కొత్తగూడెంలో శాసన సభ నియోజక వర్గ పార్లమెంటు ఓట్ల లెక్కింపు 18 రౌండ్లలో పూర్తి కానుంది. ఇందు కొరకు హాల్ నెం201 రెండవ అంతస్తులో ఏర్పాట్లు చేశారు. 253 బూత్‌లు ఉండగా 14 టేబుళ్ల ద్వారా ఓట్లను లెక్కించ నున్నారు. అశ్వారావుపేట ఓట్ల లెక్కింపు ఎంవి బ్లాక్ రెండవ అంతస్తులో హాల్ నెం.211లో జరగ నుంది. 184 బూత్‌లు ఉండడంతో 13 రౌండ్లలో లెక్కింపును పూర్తి చేయనున్నారు. పోస్టల్ బ్యాలెట్లను 116, 117 నెంబర్ హాల్స్‌లో మొదటి అంతస్తులో లెక్కించనున్నారు. 14 టేబుళ్ల ద్వారా రెండు రౌండ్లలో లెక్కింపును పూర్తి చేయనున్నారు.

## మద్యం మత్తులో ఘర్షణ.. దాడి



**ప్రజాపక్షం/ బోనకల్ :** మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన బోనకల్‌లో చోటు చేసుకుంది. మద్యం దుకాణంలో జరిగిన స్వల్ప ఘర్షణ దాడికి దారి తీయడం ఆ దాడిలో యువకుడు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం వేములనర్వ గ్రామానికి చెందిన ఊయ్యాల నాగేంద్ర బాబు, గుంటూరు జిల్లాలో అత్తగారి ఇంటి వద్ద నివసిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం వేములనర్వ గ్రామానికి వచ్చాడు. ఆదివారం సాయంత్రం బోనకల్‌కు వచ్చి ఓ మద్యం దుకాణంలో మద్యం తాగి మద్యం సీసా పగలగొట్టాడు. సీసా ముక్కలు సమీపంలో మద్యం సేవిస్తున్న బోనకల్‌కు చెందిన బొబ్బిళ్ల ఉపేందర్, మోర్లా పరశురాం పై పడ్డాయి. దీనితో పరశురాం, ఉపేందర్ నాగేంద్ర బాబుతో ఘర్షణకు దిగాడు. మద్యం దుకాణ యజమాని ముగ్గురిని బయటకు పంపించాడు. బయటకు వచ్చిన తర్వాత నాగేంద్రబాబుపై ఇరువురు దాడి చేశారు. విపరీతంగా కొట్టడమే కాకుండా రాయితో మోదారు. చుట్టు పక్కల వారు వచ్చి ఘర్షణను నివారించారు. నాగేంద్రబాబు తీవ్ర గాయాలతో ఇంటికెళ్లే ప్రయత్నంలో బోనకల్ వత్సవాయి మధ్య గల సాగర్ కాలువ వద్ద స్పృహ తప్పి పడిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన కొందరు వేములనర్వ గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకెళ్లిన తర్వాత ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నాగేంద్రబాబును ఖమ్మం తరించారు. సోమవారం ఉదయం నాగేంద్ర బాబు ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు బోనకల్ పోలీస్ స్టేషన్ లో బొబ్బిళ్ల ఉపేందర్, మోర్లా పరశురాం పై ఫిర్యాదు చేశారు. వైరా ఏఎస్‌పి ఎంఎ రెహ్మాన్, మధిర సిఐ మధు సంఘటన స్థలంకు చేరుకుని విచారించారు. మృతుడు ఎస్టి సామాజిక వర్గానికి చెందిన వాడు కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఏసిపి రెహ్మాన్ మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు కొందరు వీడియోలు తీయడం సినిమా చూసినట్లు తిలకించడం మాని ఘర్షణను నివారించడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఘర్షణను నివారిస్తే వ్యక్తి ప్రాణాలు కాపాడడం జరిగేదని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు పోలీసుల కోసం ఎదురు చూడకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

## కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**(మొదటిపేజీ తరువాయి)**

సాధారణ పరిశీలకులు డా॥ సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్ లతో కలిసి పరిశీలించారు. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవిఎం యంత్రాల కౌంటింగ్ ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ కోసం ప్రత్యేక కౌంటింగ్ హాల్‌ను ఏర్పాటు చేశామని ప్రతి కౌంటింగ్ హాల్‌లో 14 కౌంటింగ్ టేంటింగ్, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి 18 ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కౌంటింగ్ విధుల నిర్వహణకు ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద ఒక్కో కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో పరిశీలకులను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామన్నారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్‌లో 20 రౌండ్లు, పాలేరు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో 21 రౌండ్లు, మధిరలో 19, వైరాలో 18, కొత్తగూడెంలో 18, అశ్వారావుపేట సెగ్మెంట్‌లో 13, పోస్టల్ బ్యాలెట్ ఈటిపిబిఎస్ లతో కలిపి రెండు రౌండ్లలో కౌంటింగ్ పూర్తి కానున్నట్లు ఆయన తెలిపారు.



మంగళవారం జూన్ నాలుగున ఉదయం ఎనిమిది గంటలకు అన్ని కౌంటింగ్ హాళ్లలో కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించామని తెలిపారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించేందుకు భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ సెంటర్ల వద్ద మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేలా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్‌కు సర్వం సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్‌సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, జి. గణేష్, ఎల్. రాజేందర్, మధు, తహసీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు ఒక్క సీటు వచ్చే పరిస్థితి లేదు..

**(మొదటిపేజీ తరువాయి)**

అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... బీఆర్ఎస్ కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే పరిస్తితి లో లేరని అన్నారు. పదేళ్ల లో ఒక్క ఇంటిని కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. పేదవారి ప్రభుత్వం వచ్చిన తరువాత రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. తాను ఈ స్థాయిలో ఉన్నానంటే మీరు ఇచ్చిన అవకాశం అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో పాలేరు నుంచి భారీ మెజార్టీ వస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో మీరు అడిగిన న్యాయమైన కోర్కెలు తీరుస్తామని అన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, నాయకులు శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, వల్లాల రాధాకృష్ణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, చెరువు స్వర్ణ, నల్లాని మల్లిఖార్జున్‌రావు, జానకిరామయ్య, కొడాలి గోవిందరావు, మైశా శంకర్, కడియాల నరేష్, కొమ్మినేని విజయ్‌బాబు, ఇస్లావత్ బాలాజీ, సుల్తాన్ వీరబాబు, మానుకొండ వెంకటేశ్వరరావు, వేగినాటి లక్ష్మి నర్సయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్‌లో త్రివేణి విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ పాలీసెట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. సోమవారం వెలువడిన ఫలితాలలో త్రివేణి పాఠశాల విద్యార్థులు మోక్షితసాయి 118 మార్కులతో రాష్ట్ర స్థాయిలో పదవ ర్యాంకు, వివిఎస్ లక్ష్మి 113మార్కులతో 70వ ర్యాంకు, నేహశ్రీ 105 మార్కులతో 497వ ర్యాంకు, సాయి సాత్విక 98 మార్కులతో 585 ర్యాంకు, ఎన్. వెంకటేశ్వర్లు 101 మార్కులతో 594వ ర్యాంకు, అభిరాం 101 మార్కులతో 721 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. 5వేల లోపు ర్యాంకులు 15 మంది విద్యార్థులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కృష్ణవేణి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్




యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, సిఆర్‌వో కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్‌ప్రిన్సిపాల్ స్వప్న , ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బిఆర్ఎస్ జెండాను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆవిష్కరించారు. సోమవారం ఖమ్మం నగరంలోని 33వ డివిజన్‌లో జరిగిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గుండాల కృష్ణ బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన



వారిని స్మరించుకున్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కేసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట వీరభద్రం, మలిశెట్టి వెంకటేశ్వర్లు, కస్తూరి లక్ష్మి నారాయణ, పులిపాటి సంపత్ పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు



**-నేడు మద్యం దుకాణాలు బంద్**
**-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లోక్‌సభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా జూన్ నాలుగున (మంగళవారం) ఉదయం ఆరు గంటల నుంచి జూన్ ఐదు బుధవారం (బుధవారం) ఉదయం ఆరు గంటల వరకు ఆంక్షలు విధించినట్లు సిపి తెలిపారు.ఈ నేపథ్యంలో గుంపులు గుంపులుగా గుమికూడి ఉండరాదని ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డిజెలతో ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించ రాదని తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రానికి 200 మీటర్ల లోపు ఐదు గురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడడం నిషేధం. లెక్కింపు కేంద్రానికి కిలో మీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు మారణాయుధాలతో సంచరించడం నిషేధం, బహిరంగ ప్రదేశాలలో షామియానాలు, పందిళ్లు, తాతాల్కిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం. వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం చట్టబద్దమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధమన్నారు.

**నేడు మద్యం దుకాణాలు బంద్ ...**

జూన్ నాలుగున లోక్‌సభ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 24 గంటల పాటు మద్యం విక్రయాలు నిలిపి వేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం (జూన్ నాల్గున) ఉదయం ఆరు గంటల నుండి బుధవారం (జూన్ ఐదున) ఉదయం ఆరు గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలని సూచించారు. వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు మూసి వేయాలని సిపి ఆదేశించారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు డ్రైడేగా ప్రకటించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలను తెరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుత వాతావరణానికి సహకరించాలని సిపి సూచించారు.

# ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను బిఆర్ ఎస్ పార్టీ ఖమ్మంజిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలను ఎంఎల్‌సి, ఖమ్మంజిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంఎల్‌ఎ లు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి, కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్‌జెసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగాకేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని కేసిఆర్ నాయకత్వంలో సాధించుకున్నామన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలిపారన్నారు. ప్రజలకు కరెంటు, నీటి కష్టాలు లేకుండా పదేళ్లు పాలన సాగించినట్లు తెలిపారు. తెలంగాణలో కేసిఆర్ చరిత్రను చెరిపేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్ర రాజముద్ర, తెలంగాణ గీతాన్ని మార్చిన ప్రజల గుండెల్లో కేసిఆర్ ముద్రను మార్చలేరన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు వీరునాయక్, బెల్లం వేణు, తాళ్లూరి జీవన్ కుమార్, ఖమర్, తాజుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, సతీష్, ఉమా శంకర్, ఆసిఫ్, శీలంశెట్టి వీరభద్రం, సుధాకర్, మాటేటి నాగేశ్వరరావు, తోట రామారావు, తోట వీరభద్రం, మెంటెం రామారావు, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఫలితాల కోసం ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు



**ప్రజాపక్షం/వైరా:** నేడు మంగళవారం లోక్‌సభ ఫలితాలను ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు రౌండ్ రౌండ్ తాజా ఫలితాలు ప్రజలు వీక్షించే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాల్ కమీషనర్ వేణు అధికారులతో కలిసి వైరా బస్టాండ్ ఆవరణలో టెంట్ చేసి డిజిటల్ స్క్రీన్ ద్వారా ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియ గతంలో ఎన్నడూ లేనివిధంగా మొదటిసారిగా స్క్రీన్ ఏర్పాటు చేయడం ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

# నగరంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

**- సమస్యలను పరిష్కరించండి**
**-సిపిఐ నేత సలాం**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని డ్రైనేజీ వ్యవస్థకు తక్షణం మరమ్మతులు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం అధికారులకు విజ్ఞప్తి చేశారు. పలు చోట్ల డ్రైనేజీ వ్యవస్థ కుప్పకూలిపోయిందని వ్యర్థ పదార్థాలన్నీ డ్రైనేజీలో పడవేశారని ఆయన తెలిపారు. సోమవారం సిపిఐ బృందంతో పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఎన్నెస్పి రోడ్డులో డ్రైనేజీ కోసం తవ్విన మట్టితో పాటు కేబుల్ ఏర్పాటు కోసం తీసిన వ్యర్థమంత రోడ్డున పడేశారన్నారు. కొన్ని డివిజన్లలో చెత్త సేకరణ కూడా సరిగా జరగడం లేదన్నారు. ఆదివారం కురిసిన వర్షానికి రోడ్లపై డ్రైనేజీ నీరు ప్రవహించిందని ప్రధాన రహదారులే నాలుగు వర్షపు చినుకులకు ప్రజలను నానా రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నాయని సలాం తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన నగరం మొత్తం డ్రైనేజీ వ్యవస్థకు మరమ్మతులు చేసి పూడికలు తీయాలని సలాం డిమాండ్ చేశారు. ఈ బృందంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివారెడ్డి, ఎండి రెహ్మాన్, శేఖర్ నాయక్, జ్వాలా నర్సింహారావు, ఖాసిం పాషా, జాని, రమణ, దుర్గారావు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ మధిర :** రాష్ట్ర బిఆర్ ఎస్ పార్టీ ఆదేశాల మేరకు సోమవారం నియోజకవర్గ కేంద్రమైన మధిరలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ ముగింపు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు గద్దం భద్రయ్య దంపతులను, మందడపు రామారావును ఘనంగా సన్మానించారు. అనంతరం మదర్‌థెరిసా, మానసిక వికలాంగుల కేంద్రం, ఆదరణ ఫౌండేషన్, ఆర్కే ఫౌండేషన్‌లోని మానసిక వికలాంగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు పల్లపోతుల వెంకటేశ్వరరావు, కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, శివాలయ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, కటికల సత్యనారాయణరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# శ్రీ మృత్యుంజయస్వామి ఆలయంలో అన్నదానం





**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో వేంచేసి యున్న శ్రీ మృత్యుంజయస్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నిదానాల్లో అన్నదానం మిన్నా అని, ప్రతిఒక్కరూ అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని దాతలు కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బతి రమేష్, మైనిడి జగన్మోహన్‌రావు, దాతలు వేముల లక్ష్మీ, వేముల నవీన్‌కుమార్, గార్గి శ్రీనిక, ముంగి మారయ్య, ముత్యాలు వెంకటేష్, బస్వంత్ శివశంకర్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి మద్యం షాపులు, విజయోత్సవాలు బంద్




**ప్రజాపక్షం/కల్లూరు:** నేటి నుంచి మద్యం షాపులు మూడు రోజులు పాటు మూసివేసి ఉంటాయని నాలుగో తేదీన పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కారణంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూసివేసి ఉంటాయని కల్లూరు ఎస్సై షేక్ షాకీర్ తెలిపారు. స్థానిక పరిస్థితులు శాంతిభద్రతల రీత్యా మూడు, నాలుగు, ఐదు తేదీలలో దుకాణాల మూసివేతకు అధికారులు ఆదేశాల మేరకు ఇవాళ్టి నుంచి మద్యం దుకాణాలు మూసివేసి ఉంటాయని, అదే విధంగా విజయోత్సవ ర్యాలీలు, టపాసులు పేల్చడం కు అనుమతి లేదని కల్లూరు ఎస్ఐ తెలిపారు. కావున ప్రజలందరూ సహకరించాలని కోరుతున్నారు.

# ప్రారంభమైన పది సప్లమెంటరీ పరీక్షలు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి 12వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం 9 : 30 నుంచి 12 : 30 వరకు పరీక్షలు జరుగుతున్నట్లు నిర్వాహకులు దామోదర్ ప్రసాద్, పాకాల రమేష్ లు తెలిపారు. కల్లూరు పాత సమితి కేంద్రము పరిధిలో తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, ఏన్కూరు, సత్తుపల్లి మండలాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. దీనికి గాను పది మంది సిట్టింగ్ స్క్వాడ్ 144 సెక్షన్ అమలు తదితర నిబంధనలతో ఈ పరీక్షలు జరుగుతున్నట్లు వివరించారు.

# ఉక్కపోత నుంచి ఉపశమనం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు. రోహిణి కార్తెతో గత మూడు రోజుల నుంచి ఉక్కపోత, మండే ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడటంతో ప్రజలు ఉక్క పోత నుంచి ఉపశమనం పొందారు. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగటం చెట్లు కొమ్మలు విరగడం, స్తంభాలు ఒరిగిపోవడం ఇలాంటివి జరిగిపోయాయి. మళ్లీ వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరిగింది. మండలంలో వర్షంతో వాతావరణం చల్లబడింది.

## రాజారాంపేటలో ఇంటిపై పిడుగు

### -దేవాలయంలో కూలిన ధ్వజస్థంభం



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** మండలం లో రాత్రి కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు ప్రజలు అతలాకుతలం అయ్యారు. రాజారాంపేట గ్రామంలో కంటు కొండలు అనే వ్యక్తి ఇంటి పై పిడుగు పడింది. దీంతో ఇంటి పైన ఉన్న వాటర్ ట్యాంక్ పగిలిపోయింది. అంతే కాకుండా ఆ ఇళ్లు పగుళ్లు ఏర్పడ్డాయి. ఆ సమయంలో కుటుంబ సభ్యులు మరో గదిలో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీశారు. అదే విధంగా మండలం లోని అనంతనగర్ లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్థంభం కుప్పకూలింది. పలు గ్రామాలో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది. చెట్లు విరిగిపడ్డాయి.

## అనాసాగారాం కవి వీరబాబుకు పురష్కారం



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన ప్రముఖ కవి చిలకబత్తిని వీరబాబు కు విశిష్ట పురస్కారం అందుకున్నారు. ఆర్.కె.కళా సాంస్కృతిక ఫాండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఎన్.టీ.ఆర్. శత జయంతి వేడుకల సందర్భంగా హైద్రాబాద్ లో నిర్వహించిన కవి సమ్మేళనంలో తాను ఆలపించిన గేయాలు, కవిత్వం లో ప్రతిభ చూపారు. గుర్తించిన నిర్వహాకులు విశిష్ట పురష్కారం తో సన్మానించారు. అవార్డు ను అందించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహిత వీరబాబు మాట్లాడారు...మారుమూల గ్రామం కు చెందిన తనకు అనేక అవార్డులు, సన్మానాలు రావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సహాకారం మరవలేనిది అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** అర్హులైన పేదలందరికీ రూ 5లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్లాబ్ లెవెల్‌కి వచ్చి ఆగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ స్థలాలు గుర్తించి పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని గత ప్రభుత్వం చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వీధి రోడ్లు, మంచినీటి సౌకర్యం, కరెంట్ సౌకర్యం, వంటి వివిధ ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం జ్యోతి, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు గౌరీ నాగేశ్వరరావు, పోడియం వెంకటేశ్వర్లు, మాలోత్ రావూజ, సోయం వీరాస్వామి, వూకంటి రవికుమార్,పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకి ఫర్నీచర్ వితరణ




**ప్రజాపక్షం/ ఖమ్మం :** సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రానికి బేబి చైర్స్, ఫ్లోర్స్, వాటర్ ట్యాంక్, ర్యాకులు అందజేశారు. కల్లూరు ఎంపివో ఏనుగు సురేష్‌బాబు చేతుల మీదుగా సామాగ్రిని అందజేశారు. ఏనుగు శివ రాఘవ తన తల్లి భవాని పుట్టిన రోజు సందర్బంగా అంగన్‌వాడీకి సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అభ్యుదయ సన్‌రైజ్ సంస్థ విద్యా సంస్థలు, అంగన్‌వాడీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మాలతిదాస్, ప్రతినిధులు దాస్, అంగన్‌వాడీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గర్బిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## తీర్థాల సంగమేశ్వరుని భూమికి వేలం పాట

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో గల సంగమేశ్వరుని భూమికి ఈనెల 6వ తేదీన ఉదయం 11:30 గంటలకు బహిరంగ వేలం పాట ఉంటుందని, నిర్వాహణాధికారి శేషయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్వేనెంబర్లు 831,832లలోని 4:11కుంటల భూమికి 2024,25నుండి2026,27 వరకు మూడు సంవత్సరాలకు ఇవ్వనున్నారు. కావున వేలంపాటలో పాల్గొనదలుచుకున్న వారు రూ.10వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. అలాగే షరతులను వేలం పాట సమయములో చదివివినిపించడం జరగుతుందన్నారు.

# నాడు 40.. నేడు 22 రోజులు...!

### నేటితో ఫలితాల కోసం నిరీక్షణకు తెర


(ఫైల్)


**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** గత లోక్‌సభ ఎన్నికల నుంచి ఫలితాల కోసం ఎదురుచూపులు తప్పలేదు. ఫలితాల నాలుగైదు రోజులు , వారం అంటే వాటి కోసం నిరీక్షణ అంతగాఉండదు. కానీ ప్రస్తుతం 22 రోజులు తరువాత ఫలితాలను చూడబోతున్నారు. దేశా వ్యాప్తంగా ఎన్నికలు పూర్తయ్యాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు. 2019 లోకసభ ఎన్నికల సందర్భంగా తెలంగాణ లో పోలింగ్ ముగిసిన తరువాత 40 రోజులకు ఫలితాలు వెలువడ్డాయి. ఈ సార్వత్రిక ఎన్నికలలో కీలక ఘట్టమైన పోలింగ్ ముగిసిన తరువాత ఫలితాలు ఈవీఎంలలో నిక్షిప్తమయ్యాయి. 22 రోజుల తరువాత మంగళవారం ఓట్ల లెక్కింపు తో నిరీక్షణ కు తెర పడనున్నది.

**ఫలితాలపై విశ్లేషణ...**

ఖమ్మం లోక్‌సభ స్థానం లో మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు లు పోటీ పడ్డారు. వీరిలో కాంగ్రెస్‌బీఆర్ఎస్ ల మధ్య పోటీ హోరాహోరీగా సాగిందని నాయకులు భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఓటరు నాడిని పసిగట్టేందుకు పార్టీలు అనేక కోణాలలో విశ్లేషకులు మొదలు పెట్టారు. అన్ని పార్టీల అభ్యర్థులు శాసనసభ నియోజకవర్గాల వారీగా అనుకూల, ప్రతీకూల పరిస్థితుల పై పలు కోణాలలో రెండు రోజులు గా విశ్లేషణలు చేస్తున్నారు. లెక్కలకు మంగళవారం తో తెర తొలుగుతుంది..

# ప్రమాదాలకు కేరాఫ్‌గా.. మధిర ఆర్వోబి బ్రిడ్జి..!

- మద్యం మత్తు, ఓవర్ స్పీడ్, గుంతలతోనే ప్రమాదాలు
- వరుస సంఘటనలతో ఆందోళన చెందుతున్న ప్రయాణీకులు
- ఆర్వోబి బ్రిడ్జిని బాగు చేయాలని ప్రజల వినతి










**ప్రజాపక్షం/ మధిర :** మధిర ఆర్వోబి బ్రిడ్జిపై గత వారంరోజులుగా వరుస రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో ఆర్వోబి బ్రిడ్జి ప్రమాదాలకు కేరాఫ్‌గా మారింది. ఈ బ్రిడ్జిపై ప్రయాణించాలంటేనే వాహనదారులకు వణుకుపుడుతుంది. ఇటీవల ఆర్వోబి బ్రిడ్జిపై వరుసగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో కొంత మందికి తీవ్రగాయాలు కాగా మరికొంత మంది మృతి చెందటం జరిగింది. ఈ ప్రమాదాలకు ముఖ్య కారణం బ్రిడ్జిపై అక్కడక్కడ శ్లాబ్ పెచ్చులు పెచ్చులుగా ఊడిపోవటం, జాయింట్ సీళ్లు పాడైపోవటంతో గుంతలు ఏర్పడటంతో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే మద్యం మత్తు, ఓవర్ స్పీడ్ కారణంగా ఎదురెదురుగా వాహనాలు ఢీకొనడం, అదుపు తప్పి పడిపోవడంతో రోడ్డు ప్రమాదాలకు గురై గాయాలుపాలుకావడం, ప్రాణాలను కోల్పోతున్న సంఘటనలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లు భట్టి విక్రమార్క ఇలాకాలో మధిర నడిబొడ్డున ఉన్న ఆర్వోబి బ్రిడ్జి మరమ్మత్తులకు గురైతే అధికారులు స్పందించకపోవటం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన ఆర్వోబిని బాగు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు మొద్దు నిద్ర వీడాలి : బెజవాడ**



మధిర ఆర్వోబి బ్రిడ్జిపై గత కొన్నిరోజులుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించకపోవటం హస్యాస్పదంగా ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు. ఇప్పటికే ఆర్వోబిపై వందల సంఖ్యలో జరిగిన వాహన ప్రమాదాల్లో ఎంతోమంది క్షతగాత్రులైయ్యారని, పదులసంఖ్యలో ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి తక్షణమే ఆర్వోబి బ్రిడ్జికి కనీస మరమ్మత్తులు నిర్వహించి భవిష్యత్‌లో ప్రమాదాలు జరుగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/కూసుమంచి :** కూసుమంచి మండల మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. వెంకట్ రెడ్డి తల్లి రామసహాయం పద్మమ్మ ఇటీవలే మృతిచెందగా కూసుమంచి మండలం పోచారం గ్రామంలో వారి స్వగృహం నందు పద్మమ్మ చిత్రపటానికి మంత్రి తుమ్మల పూలు చెల్లి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రవికుమార్ .కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ముదిరెడ్డి కేశవరెడ్డి, ఎండి.అహ్మద్ అలీ, గుండా దామోదర్ రెడ్డి, వడిత్య సెట్ రామ్ నాయక్, రామా శ్రీను, రేలా వెంకట రెడ్డి, నెల్లూరి శేషగిరి, బాలాజీ, శ్యామ్ సుందర్ రెడ్డి, కొండా మహిపాల్, అర్వపల్లి జనార్ధన్ గౌడ్, వీక్రమ్ రెడ్డి, రఘు నాయక్, రామ్ గోపాల్, మిథున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటపై కోటి ఆశలు..!





**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని రైతులందరూ వానాకాలం పంటపై కోటి ఆశలు పెట్టుకున్నారు. సాగుకు సిద్ధమవుతున్న సమయంలో రైతులందరూ పలు రకాల పంటలు సాగు చేసేందుకు దుక్కులు దున్నుతూ సిద్ధమయ్యారు. గత సంవత్సరంలో అతివృష్టి అనావృష్టితో కుదేలైన రైతులు దెబ్బతిన్నారు. కల్లూరు మండలంలో 44 వేల ఎకరాలలో 22 వేల మంది రైతులు పలు రకాల పంటలను ఒక్కో ఎకరం పంట 22వేల నుంచి 30 వేల రూపాయలు నగదు ఖర్చుతో పంటలను సాగు చేసుకునేందుకు ప్రణాళికతో సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పచ్చిరొట్ట విత్తనాలు చల్లి సిద్ధం చేసి ఉంచారు. వర్షాలకు రుతుపవనాలు రావడంతో విత్తనాలు, ఎరువులు పెట్టుబడికి సిద్ధం చేసుకుంటున్నారు. పొలాలకు పోషకాలు ఉండే నల్ల మట్టిని చెరువుల ద్వారా తోలి చదును చేసుకుని ఉంచుకున్నారు. ఎక్కువగా మండలంలో పత్తి, వరి, మిర్చి పై సాగు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. ఇదే విధంగా గత సంవత్సరం ఖరీఫ్ రబీ కలిసి రానందున కొందరు రైతులు బోర్లు వేసుకుని పంటలను సాగు చేసుకునేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇప్పటికే సేంద్రియ ఎరువులను పొలాలకు ట్రాక్టర్ల ద్వారా తోలి సిద్ధం చేశారు. ఈ సంవత్సరం సేంద్రియ ఎరువుల కన్నా చెరువులలో నల్ల మట్టిని తోలుకొని భూసారం పెంచుకొని అధిక దిగుబడిని పొందేందుకు రైతులు ఎంతో ఆశతో పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. గత సంవత్సరం ఖరీఫ్, రబీ కష్టాలలో ముంచి నష్టాలకు నెట్టడంతో రైతులు అప్పులు పాలై దిగాలులో ఉన్నారు. ఈ సంవత్సరమైనా ఖరీఫ్ కాలం కలిసి వచ్చేనా? అంటూ రైతులు చర్చించుకుంటున్నారు. అంతా దేవుడిపై భారం వేసుకొని ముందుకి వెళ్లడానికి సిద్ధమయ్యారు. ఖరీఫ్ కాలం ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయానికి సిద్ధమయ్యారు. మండల పరిధిలోని చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, మర్లపాడు, చెన్నూరు, ముచ్చవరం, యజ్ఞనారాయణపురం, ఎర్రబోయినపల్లి, రఘునాథగూడెం, చంద్రుపట్ల, కల్లూ రు, కొర్లగూడెం నారాయణపురం, బత్తులపల్లి, పేరువంచ తదితర గ్రామాలలో రైతులు పొలాలను చదును చేసుకుని సిద్ధంగా ఉన్నారు. మరికొందరు చదును చేసుకొని పచ్చిరొట్ట విత్తనాలను చల్లుకుంటున్నారు.

# రహదారిపై ప్రమాదకరంగా గుంతలు..!



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం పెద్ద కోరుకొండలో కల్లూరు టూ మధిర రహదారిలో ప్రమాదకరంగా గుంటలు ఏర్పడటంతో వాహనదారులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు. అకస్మాత్తుగా గుంటలు రాత్రిపూట కనపడకపోవడంతో కిందపడి గాయాల పాలవుతున్నారు. తరచూ ఇక్కడ గుంటలు ఏర్పడటంతో శాశ్వతంగా మరమ్మతులు చూపించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. ఈ రహదారిపై తరచూ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రజలు వాహనదారులు ప్రయాణాలు చేస్తుంటారు. ప్రధానంగా కల్లూరు టూ మధిర రహదారిలో అనునిత్యం ప్రతి రోజు చెన్నూరు, లింగాల, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం, వాచ్య నాయక్ తండ, ఊటుకూరు, మధిర తదితర ప్రాంతాల వారు ఈ రహదారిపై ప్రయాణాలు చేస్తూ ఉంటారు. ఇదే ప్రాంతంలో గుంటలు ఏర్పడటం వలన వాహనదారులకు ఒళ్ళు గుల్ల ఓనమైపోతుంది. అదే విధంగా ఎక్కువగా హైవే వాహనాలు తిరగడంతో ప్రధానంగా రోడ్డుపై గుంటలు గుంటలుగా ఏర్పడుతున్నవి. ఆర్ అండ్ బి శాఖ వారు స్పందించి మరమ్మత్తులు చేపించాలని వాహనదారులు, ప్రయాణికులు రోడ్లు, భవనాలు శాఖ అధికారులను కోరుతున్నారు.

# పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాకలోని ఐటిసి కర్మాగారంలో సోమవారం ఐఎన్‌టియూసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐటిసి పిఎస్‌పిడి కర్మాగారంలో పెండింగ్ సమస్యలపై నిరసిస్తూ కార్మికులు భారీ సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియూసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇన్‌టైం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం వేతన ఒప్పంద కాలం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవటానికి నిరసనగా ఐటిసి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గుర్తింపు సంఘానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా భారీ నినాదాలతో నిరసన తెలియజేశారు. అదే విధంగా రాసుకున్నటువంటి ఎన్నో సమస్యలు పెండింగ్‌లో ఉననాయని అవన్నీ త్వరితగతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల నివాసానికి నూతన క్వార్టర్స్ నిర్మాణం, ప్రస్తుతం ఖాళీగా ఉన్న 140 పాత కోటర్స్‌కి కౌన్సిలింగ్ చేసి కార్మికులకు ఇప్పించాలని, భోజన శాల డైనింగ్ హాల్‌లో ఏసీ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు స్కిల్ మాట్రిక్స్ ఇలా ఇలా పెండింగ్ సమస్యలు చాలా ఉన్నాయని అవి త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మొత్తం 30 సమస్యల మీద యాజమాన్యానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టియూసి మిత్రపక్షాల నాయకులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, కాంట్రాక్ట్ వర్కర్స్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/దమ్మపేట:** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా అశ్వారావుపేట బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పండ్లు అందజేశారు. అనంతరం మాజీ మంత్రి ట్రబుల్ షూటర్, ఎమ్మెల్యే హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా దమ్మపేటలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, ఉపాధ్యక్షులు గాజబోయిన ఏసు బాబు, రావుల శ్రీను, ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, అబ్దుల్ జిన్నా, బుడే, కాసిని శ్రీను, బలుసు గోపి, పసుమర్తి విశ్వేశ్వరరావు, పాకనాటి శ్రీను, రావూరి వీరయ్య, మండవ సత్య, మడిపల్లి పోలరావు, గాంధీ, కొండ్రముచ్చు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దొంగలు బాబోయి దొంగలు..!

### -ఆలయాల హుండీలలో చోరీలు -స్పందించని పోలీసులు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఆలయాల్లో గల హుండీలు పగలగొట్టి చోరీ చేసిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బెండాలపాడు గ్రామంలో గల భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీని పగలగొట్టి నగదును ఎత్తుకు వెళ్లారు. ఆదివారం ఉదయం గుడికి వెళ్లిన భక్తులు గమనించి గ్రామస్తులకు తెలియజేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల స్థానిక ముత్యాలమ్మ గుడి ఆలయంలో హుండీ పగలగొట్టి నగలను దోచుకు వెళ్ళినట్లు ఆలయ ఛైర్మన్ పవన్ తెలిపారు. ఇటీవల దామచర్ల గ్రామంలో ఒక ఇంటిలో దొంగలు జొరబడి నగలు, డబ్బులు దొంగిలిచ్చినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. రావికంపాడు గ్రామంలో గల ముత్యాలమ్మ గుడిలో కూడా చోరీ జరిగినట్లు సమాచారం. వీటిపై పోలీసులు స్పందించడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.

## శివాలయంకు సీసీ కెమెరాలు అందజేత



**ప్రజాపక్షం/ములకలపల్లి:** రాజుపేట గ్రామానికి చెందిన వల్లపు మహేష్ వెంకటరమణ దంపతులు వారి కుమారుడు సూరిబాబు జన్మదినవ సందర్భంగా సోమవారం ములకలపల్లి శివాలయానికి సుమారు రూ 30వేల విలువ కలిగిన సీసీ కెమెరాలను అర్చకులు సురేష్‌కి అందించారు. ఈసందర్భంగా మహేష్ కుటుంబకు శివ అనుగ్రహ పాప్తి చెందాలని అర్చకులు పూజలు చేశారు.

## నిషేదిత గుట్కా, పాన్ మసాల విక్రయిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/దమ్మపేట:** ప్రభుత్వం వారు నిషేధించిన గుట్కా, పాన్ మసాలాలపై దమ్మపేట, మందలపల్లి నందు గల కిరాణా మరియు పాన్ షాపుల నందు దమ్మపేట పోలీస్‌లు సోమవారం రైడ్ చేశారు. ఈ రైడుల్లో మొత్తం నాలుగు కేసులలో రూ. 1,43,590/ విలువ గల గుట్కా, పాన్ మసాలాలను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇకపై ఎవరైనా గుట్కా, పాన్ మసాలాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఉద్యమకారులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/కూసుమంచి :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ బాపు కెసిఆర్ ఆదేశాల మేరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు షేక్ రంజాన్ నాయకన్ గూడెం గ్రామానికి చెందిన మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉల్లోజు వెంకన్నకి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సన్మానం చేయడం జరిగింది. ఎత్తిన జెండా విడవకుండా ఎన్నో అవమానాలను భరిస్తూ ఎన్నో కేసులు అనుభవించిన వారిని రాష్ట్ర పార్టీ గుర్తించి సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఉద్యమకారులు తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ ఉద్యమకారులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఉద్యమకారులను గుర్తించి ఇంతటి ఘన సన్మానం చేసిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కి రాష్ట్ర పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.

## గంజాయి నియంత్రణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** గంజాయి నియంత్రణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డివైఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఏదులాపురం గ్రామంలో సోమవారం డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం పవన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బషీరుద్దీన్ మాట్లాడుతూ...నేటి యువత గంజాయికి బానిసలు అవుతున్నారని పట్టణ ప్రాంతంలో ఉన్న యువకులే కాకుండా గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత కూడా గంజాయికి బానిసలవడం ఆశ్చర్యకరం అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువత చెడు వ్యసనాలకు బానిసై బంగారంలాంటి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కోరారు. జీవితంతో ఉన్న శిఖరాలు అధిరోహించి దేశానిక, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి శ్రీను, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఊరడీ సుదర్శన్‌రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అనిష్, ఊరడి విజయ్‌రెడ్డి, రేవంత్‌బాషా, రవి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఉపేందర్, యాదగిరి, అన్వేష్, నరసింహారావు పాల్గొన్నారు.

# ఎన్నికల ఫలితాలపై హై ఓల్టేజ్



- గెలుపు ఓటములపై తీవ్రచర్చ
- ఏపి రిజల్ట్ పై తెలంగాణలో కోట్ల రూపాయల బెట్టింగ్‌లు
- గెలువాలంటూ యాగాలు, పూజలు
- సంబురాలకు సిద్ధం

**ప్రజాపక్షం/భద్రాచలం :** దేశ వ్యాప్తంగా నేడు వెలువడ నున్న ఎన్నికల ఫలితాలపై హై ఓల్టేజ్ మొదలైంది. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ చైతన్యం గలది కావడంతో చిన్నల నుండి పెద్దల వరకు ఎవరి నోట విన్నా నేటి ఫలితాల మాటే వినిపిస్తోంది. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల విషయంలో కాంగ్రెస్ అధిక సీట్లు దక్కించుకుంటుందనే వాదన తొలినాళ్ల నుండి వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ బిఆర్‌ఎస్ గ్రాఫ్ కొద్దిగా పెరిగినట్లు పలువురు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది మంది ఎంఎల్‌ఏలు కాంగ్రెస్ వారే ఉండటంతో పాటు, పార్లమెంట్ స్థానాల పరిధిలో అసెంబ్లీ సీట్లు అన్ని కాంగ్రెస్ చేతిలో ఉండటం ఈ ఫలితాలు కలిసివస్తాయని అంతా భావిస్తున్నారు.

**ఏపి ఫలితాలపై...**

ఏపి ఫలితాలపై తెలంగాణలో తీవ్ర చర్చ సాగుతోంది. స్వరాష్ట్రం ఫలితాల కంటే ప్రక్క రాష్ట్ర ఫలితాలపై ఇప్పుడు అంతా ఆసక్తి చూపుతున్నారు. ఇదిలా ఉండగా కోట్లాది రూపాయల బెట్టింగులు సాగుతున్నాయి. వైసిపి అధిక సీట్లు గెలుచుకుని మరో సారి అధికారం చేపట్టబోతోందని ఓ వర్గం, కూటమి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని మరో వర్గం, దేశంలో మరోసారి నరేంద్రమోడి నాయకత్వంలో బిజేపి, రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని పందేలు కాస్తున్నారు. ప్రధానంగా సరిహద్దున ఉన్న భద్రాచలం, మదిర నియోజకవర్గాల పరిధిలో ఈ టెన్షన్ మరింత ఎక్కువగా ఉంది. గడిచిన రెండు రోజులుగా భద్రాచలం కేంద్రంగా భారీ మొత్తంలో బెట్టింగ్‌ల పర్వం సాగినట్లు పుకార్లు వస్తున్నాయి.

**సంబురాలకు సిద్ధం...**

ఇటు తెలంగాణలోని పార్లమెంట్ ఫలితాలు, అటు ఏపిలోని అసెంబ్లీ ఫలితాలు, దేశవ్యాప్తం ఫలితాలపై సంబురాలు చేసుకునేందుకు ఆయా పార్టీలకు చెందిన అభిమానులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున బాణాసంచాలు తెచ్చి సిద్ధంగా పెట్టుకున్నారు. తమ పార్టీ గెలవాలంటే తమ పార్టీ గెలవాలంటూ చాలా మంది యాగాలు, పూజలు చేస్తున్నారు. నేడు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఫలితాలు వెలువడి జాతకాలు తేలనుండటంతో దేశవ్యాప్తంగా కూడా హై టెన్షన్ నెలకొంది.

# గంజాయి రవాణాపై ఉక్కుపాదం



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఎస్‌పి రోహిత్ రాజ్ జిల్లాలోని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఎస్‌పి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిషేదిక గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సరిహద్దుల్లో ఉన్న ఇతర జిల్లాల, రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయం పాటిస్తూ సమాచారాన్ని సేకరిస్తూ పట్టుకుని, నింధితులకు త్వరితగతిన శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్ధాలను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన టిఎస్ఎన్ఏబి వారి సూచనలతో నింధితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిస్సా రాష్ట్రాల నుండి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర లకు నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేసేందుకు అక్రమార్కులు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయ కోరారు.

# ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి శ్రీ రాత్రి మహోత్సవాలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమాన్ జయంతి త్రిరాత్రి మహోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. స్వామివారికి లక్ష తమలపాకులతో అర్చన నిర్వహించారు. సోమవారం ఉదయం స్వామివారికి గంధ సింధూరం, తమలపాకులతో అర్చన నివేదన సమర్పించారు. 11 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు స్వామివారికి గ్రామ సేవ జరిపారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు చల్లగుళ్ళ కృష్ణయ్య, బొంతు మాధవరావు, నాగళ్ళ ప్రసాద్, బొంతు కృష్ణారావు, బోస్, బొంతు చంద్రశేఖర్, మాధురి మధు, శర్మ, పురుషోత్తం, బొంతు చిన్న మాధవరావు, గుడిమెట్ల సన్స్ దోసపాటి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా దశాబ్ది ముగింపు వేడుకలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** వైరా నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన దశాబ్ది ముగింపు వేడుకల్లో భాగంగా వైరా నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను బానోతు మదన్‌లాల్ ఎగరవేశారు. వైరా నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల్లో బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్, ఐదు మండలాల వివిధ హోదాల్లో ఉన్న సహచర బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణను సాధించి స్వరాష్ట్రంలో తొట్టతొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో దశాబ్దకాలం పాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బిఆర్‌ఎస్ పార్టీ కెసిఆర్ ప్రభుత్వానిదేనని పునరుద్ఘాటించారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని దవాఖానాల్లో అనాధశరణాలయాల్లో స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.

## రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో జరిగే లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్ర కంట్రోల్ రూములో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ఎన్నికల సాధారణ పరిశీలకులు డా।।సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్‌ల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ల ఓట్లు, ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఈ విఎం ల ఓట్ల లెక్కింపు కోసం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో సిబ్బందిని బృందాల వారీగా ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించుకుని పారదర్శకంగా కేటాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్‌వోలు ఆదర్శ్‌సురభి, బి. సత్యప్రసాద్, ఎం. రాజేశ్వరి, వేణుగోపాల్, గణేష్, రాజేందర్, మధు, ఎల్‌డిఎం శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్‌లో తెలంగాణ గ్రామర్ స్కూల్ విద్యార్థుల విజయభేరి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలంలోని తెలంగాణ గ్రామర్ స్కూల్ పాఠశాల నందు సోమవారం వెలువడిన పాలిసెట్ ఫలితాలలో నందిగామ సత్య చరణ్ (274) ర్యాంక్, యన్నం శ్రీనిధి (937) స్టేట్ ర్యాంకులు సాధించి విజయభేరి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను తెలంగాణ గ్రామర్ స్కూల్ చైర్మన్ ఎస్కే జానీ మియ, పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిరా, కరస్పాండెంట్స్, పాఠశాల సిబ్బంది, అధ్యాపక బృందం పలువురు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా బిఆర్‌ఎస్ ముగింపు ఉత్సవాలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం ఆనాడు తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అనే హృదయ బందంతో కూడుకొని ఆనాడు ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించి తెలంగాణ రాష్ట్ర జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం ఉద్యమాల్లో ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఆనాటి ఉద్యమాల్లో పాల్గొన్నటువంటి మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ఖమ్మం జిల్లా బిఆర్‌శ్రీస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఉద్యమకారులను సన్మానించడం జరిగింది. వైరా నియోజకవర్గ సింగరేణి మండలం మలిదశ ఉద్యమకారులు జడల వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, తోటమల్ల సాయికుమార్, బాదావత్ శంకర్‌నాయక్, గుగులోతు వీరునాయక్, పెద్దబోయిన సురేష్‌లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అన్ని నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు, వివిధ హోదాల్లో ఉన్న పెద్దలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి, నాగభూషణం, ఆర్‌జెసి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హరినాధ్‌రెడ్డికి ఘన నివాళి



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి బి.హరినాధ్‌రెడ్డి మృతికి నివాళులు అర్పించారు. జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి, ఆదివారం నాడు అనారోగ్య కారణంగా మృతి చెందారు. క్రీడల నిర్వాహకులు బి.హరినాధ్‌రెడ్డికి, ప్రగతి మైదాన్‌లో జరిగిన రాష్ట్ర బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ముగింపు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన క్రీడల అధికారి ఎం.పరంధామరెడి పాల్గొని ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడల అభివృద్ధికి హరినాధ్‌రెడ్డి ఎంతో కృషి చేశారని ఆయన ఆదర్వంలో ఎన్నో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర టోర్నమెంట్స్ జిల్లాలో నిర్వహించి చాలామంది క్రీడాకారులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి కృషి చేశారని, దాదాపు 50 సంవత్సరాలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహిధర్, కోశాధికారి రాసపల్లి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దారా నగేష్, సెక్రటరీ బాబు, టిడిపి మాజీ వార్డు మెంబర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

# ఆంధ్రాకు తెలంగాణ మద్యం..!




**-ఆంధ్రా సరిహద్దు కావడమే ఇందుకు కారణం**
**-ఆ వైన్‌షాపు నిర్వాహకుడూ ఆంధ్రుడే..!**
**-పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు**



**ప్రజాపక్షం/వైరా:** ఆ వైన్ షాపు ఆంధ్రా రాష్ట్రం సరిహద్దులో పెట్టడం వారి వ్యాపారానికి సరికొత్త నిర్వచనానికి పలికింది. ఎందుకంటే ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల్లో గ్రామాల వార్డు వైన్‌షాపుకి పోవాలంటే ఊటుకూరు వరకు వెళ్లాలి కాని ఊటుకూరుకు వెళ్లిన అన్ని మద్యం బ్రాండ్‌లు దొరుకుతాయని మాత్రం లేదు. అందుకే ఈ క్రమంలో ఇటీవల కాలంలో వైన్ షాపులో టెండర్ల సమయంలో వైరా మండలం పాలడుగులో వచ్చిన వైన్ షాపును కొన్ని రోజుల తర్వాత ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైనా నెమటి సమీపంలోని దాచాపురం, గన్నవరం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో వైన్‌షాపు ఏర్పాటు చేయడమే వారి వ్యాపార అభివృద్ధికి ఒక పెద్ద పునాది వేసిందని ఆరోపణలు లేకపోలేదు. ఎందుకంటే ఈ వైన్‌షాపు నుండి ఆంధ్రా ప్రాంతానికి పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలు కారుల్లో, ఆటోల్లో మద్యం విచ్చలవిడిగా తరలిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. తెలంగాణ మద్యం నిబంధనలను తుంగలో తొక్కి వారి అధిక సంపాదన ధ్యేయంగా పెద్ద ఎత్తున మద్యాన్ని ఆంధ్రాకు తరలిస్తున్నారు. నేడు ఆంధ్రాలో శాసనసభ ఎన్నికల ఫలితాలు వెల్లడి నేపద్యంలో తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన దాచాపురం వద్ద ఉన్న వైన్‌షాపు నుండి పెద్ద ఎత్తున మద్యం ఆంధ్రాకి తరలించారని ఆరోపణలు లేకపోలేదు. అసలు తెలంగాణ మద్యం ఆంధ్రాకు తరలించే అందుకే ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన నెమలి సమీపంలో ఉన్న దాచాపురం, గన్నవరం క్రాస్ రోడ్డు వద్ద ఈ వైన్షాపు పెట్టడం జరిగిందని ఆరోపణలు పెద్దగా వినిపిస్తున్నాయి. రోజుకు పెద్ద ఎత్తున ఈ వైన్ షాపు నుండి ఆంధ్రాకు మద్యం తరలించడం జరుగుతుందని ఈ వైన్ షాపులో పనిచేసే వ్యక్తి ఆంధ్రా ప్రాంతానికి చెందిన వాడు కావడం విశేషం. ప్రస్తుతం ఆ వ్యక్తి పాలడుగులోనే ఉంటూ వైన్ షాపులో విధులు నిర్వహిస్తున్నాడు. అతనుకున్న ఆంధ్రా సంబంధాలతో ప్రతిరోజు మద్యం తరలించడంలో అతను ఒక దిట్ట అనే ఆరోపణలు లేకపోలేదు. గత కొన్ని రోజులుగా ఈ షాపు నుండి ఆంధ్రాకు మద్యం తరలిస్తున్నారు. కొంతమంది వారిని నిలదీయగా మా ఇష్టం మీరెవరురా చెప్పేది మా ఇష్టం వచ్చినట్లు తరలించుకుంటాం. మాకు అధికారులు అండదండలు ఉన్నాయి. మా యాజమాన్యం ఏదైనా చూసుకుంటుంది. మీరెవరు చెప్పడానికి అంటూ వారిపై దురుసుగా మాట్లాడటం జరిగిందని ఆరోపణలు లేకపోలేదు. అంటే అక్రమ మద్యం ఆంధ్రాకి తరలించడంలో వైన్‌షాపు నిర్వాహకులకు సహకరిస్తుంది ఎవరు?అధికారుల పేరుని ఎందుకు వాడుకుంటున్నారు? అధికారులకు తెలిసే వీరు ఆంధ్రాకి మద్యం సరఫరా చేస్తున్నారా? ఎందుకు మరి అధికారులు పేరును పదేపదే అండదండలు ఉన్నాయని ప్రస్థావిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో ఉన్న వైన్‌షాపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్దంగా ఆంధ్రాకు మద్యం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వేధింపులకు గురైతే షీ టీమ్స్‌కు సమాచారం ఇవ్వండి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మహిళలు, విద్యార్థినిలు వేధింపులు, ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీ టీమ్స్‌కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్ బృందాలతో నిఘా ఉంచామని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేధింపులకు గురైన బాధితులు వెంటనే షీ టీమ్స్‌ను సంప్రదించాలని సిపి సూచించారు. ఇటీవల తల్లాడ ప్రాంతానికి చెందిన ఓ యువతికి సోషల్ మీడియా (ఇన్‌స్టాగ్రామ్) ద్వారా ఓ వ్యక్తి స్నేహంగా ఉంటూ అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెడతానంటూ బ్లాక్ మెయిల్ చేశాడని సదరు యువతి షీ టీమ్స్‌ను సంప్రదించిందని నిందితునిపై తల్లాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వేధించే పోకిరీలపై బాధిత మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్, బహిరంగ ప్రదేశాలలో షీటీమ్స్ మాఫ్టిలో తిరుగుతూ నిఘా పెట్టినట్లు సిపి తెలిపారు. మే నెలలో 13 ఫిర్యాదులు వచ్చాయని అందులో మూడు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా అందులో మరో మూడు పెట్టి కేసులుగా నమోదు చేయడం జరిగిందని మరో ఐదుగురికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా 48 అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులను, మహిళలను చైతన్యపర్చినట్లు తెలిపారు. మహిళలు, విద్యార్థినిలు వేధింపులకు సంబంధించి షీ టీమ్ సెల్ నెం 8712659222 సమాచారం అందించాలని సిపి తెలిపారు.

# తెలంగాణ అభివృద్ధికి అడ్రస్ కెసిఆర్

**మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్**







**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి బానోతు మదన్‌లాల్ అన్నారు. వైరాలో బిఆర్ఎస్ పార్టీ కారాయలయంలో తెలంగాణ రాష్ట్రదశాబ్ది ఉత్సవాలు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి సారధ్యంలో ఎన్నో ఉద్యమాల ఫలితంగా ఏర్పడిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించి రైతుల సంక్షేమానికి పాటుపడ్డారని అన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. కళ్యాణలక్ష్మి , దళితబంధు, బిసి బంద్ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధికి పెద్ద పీఠ వేసిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. రైతులు అభివృద్ధికి పెద్ద పీఠ వేసిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. రతైఉలు అభివృద్ధిరి రైతుబంద్, రైతుభీమా తీసుకొని వచ్చిన నాయకుడు కెసిఆర్ అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను మదన్ లాల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులుతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన షాపుల తనిఖీ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంలోని వెంకటకృష్ణ ట్రేడర్స్ వైరా, తాటిపూడి విజయలక్ష్మి ఫెర్టిలైజర్స్ షాపులను వైరా సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి ఎస్.పవన్‌కుమార్, ఎస్‌హెచ్‌వో వైరా వంశీకృష్ణ నకిలీ విత్తనాలను అరికట్టే విధంగా మండలంలోని అన్ని విత్తన దుకాణాలను తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా రైతులు విత్తనాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం, విత్తన వ్యాపారులు కూడా రైతులకు సక్రమంగా బిల్స్ నమోదు చేస్తున్నారా లేదా చెక్ చేసుకోవడం వివిధ కంపెనీల విత్తన ప్యాకెట్ల వెరైటీలు లాట్ నెంబర్లు జీవోటిలు సరిగా ఉన్నాయా లేదా అని చెక్ చేయడం జరుగుతుంది. విత్తన వ్యాపారాల షాపు మెయింటెన్స్‌లో భాగంగా విత్తనాధికృత లైసెన్స్ డిస్ప్లే చేయడం అందుబాటులో ఉన్న వెరైటీలు స్టాక్ బోర్డు వ్రాయడం, స్టాక్ రిజిస్టర్‌లో రోజువారి సేల్స్ నమోదు చేసి రైతు వారీగా సేల్ రిజిస్టర్‌ని మెయింటెన్ చేయడం వంటి అంశాలన్నీ చెక్ చేయడం జరిగిందని ఏడిఏ కరుణశ్రీ తెలిపారు.

# చిన్నారి పరిణితను ఆశీర్వదించిన జర్నలిస్టులు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో సోమవరం గ్రామంలో జర్నలిస్టు రేచర్ల నాగరాజు, మానస దంపతుల కూతురు పరిణిత ఓణీల ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు తాండ్ర రమేష్, సూతకాని ప్రేమ్‌చంద్, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్‌రావు, గొల్లమందల విజయ్, ఆదూరి ప్రేమ్‌కుమార్, ఆది శ్రీకాంత్, అక్కిశెట్టి రవితేజ, వెన్నపూస వీరారెడ్డి, చింతల వసంతరావు, భూక్యా శ్రీనివాస్‌రావు, శేషగిరి, మామిళ్ళపల్లి విజయ్, రఫి, దినేష్‌చౌదరి, నర్సింహారావు, గోవింద చారి తదితరులు చిన్నారి పరిణితను ఆశీర్వదించారు.

# సింగరేణి పైప్‌లైన్‌ల లీకేజీలను అరికట్టాలి



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ బస్తీలు, కార్మిక వాడల్లో సింగరేణి సంస్థ త్రాగునీటి సరఫరాకు ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని సిపిఐ పక్ష కౌన్సిలర్లు, నాయకుల బృందం సింగరేణి అధికారులను కోరారు. ఈ మేరకు పట్టణ పరిధిలోని దుర్గ కళామందిర్ సమీపంలోని ఏర్పడిన పైప్‌లైన్‌ల లీకేజి ప్రాంతాన్ని సోమవారం కౌన్సిలర్లు, నాయకుల బృందం సందర్శించింది. అనంతరం సింగరేణి సంస్థ సివిల్ జనరల్ మేనేజర్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాల దాహార్తిని తీర్చేందుకు సింగరేణి సంస్థ పైప్‌లైన్‌ల ఏర్పాటు చేసి నీటి సరఫరా చేపడుతుందని, చాలా ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌ల కావడంతో లీకేజీలు ఏర్పడి త్రాగునీరు వృధా అవుతుందని, నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాజమాన్యం స్పందించి పైప్‌లైన్‌లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని, క్రమం తప్పకుండా నీటి సరఫరా చేపట్టాలని కోరారు. ప్రతినిధి బృందంలో నాయకులు, కౌన్సిలర్లు, గెడ్డాడు నగేష్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, యూసుఫ్, బోయిన విజయ్‌కుమార్, అజీజ్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్సా శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** కార్మిక ఉద్యమ నేత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు పర్సా సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల్లో భాగస్వామ్యమైన ప్రతిఒక్కరికి పేరుపేరునా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి, కార్యదర్శి ఎజె.రమేష్‌లు ధన్యవాదాలు తెలియజేశారు. కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి బొగ్గు గనుల్లో కార్మిక సమస్యలపై యూనియన్‌ని స్థాపించి కార్మికులను ఐక్యం చేసిన పర్సా శత జయంతి ఉత్సవాలను కొత్తగూడెంలో జరపడం సంతోషదాయకమన్నారు. సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పనిచేసిన పర్సా మార్గంలో పయనించడం, వారి ఆశయ సాధనకు పునరంకితం కావడం భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావడం, ఈ శత జయంతి ఉత్సవాల సందేశాన్ని ఇచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన అఖిల భారత రెండు తెలుగు రాష్ట్ర సిఐటియు నాయకత్వానికి, సింగరేణి మాజీ డైరెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సోదర, ప్రజా సంఘాల కార్యకర్తలకు , నాయకత్వానికి సిఐటియు జిల్లా మండల కమిటీ సభ్యులకు మేధావులకు కళాకారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.